మెరిపించే మెలకువలు!

ఏపీపీఎస్‌సీ గ్రూప్‌-I

మార్చి 17న ఏపీపీఎస్‌సీ గ్రూప్‌-I ప్రిలిమనరీ (స్క్రీనింగ్‌) జరగనుంది. ఈ స్క్రీనింగ్‌లో రెండు పేపర్లు, ప్రతి పేపర్‌లో 120 ప్రశ్నలు.. 120 మార్కులు. అంటే పోటీ 240 మార్కులకు ఉంటుంది. సగటు స్థాయి ప్రశ్నపత్రం వచ్చినప్పుడు 60 నుంచి 65 శాతం మార్కులతో ప్రిలిమినరీ గట్టెక్కి మెయిన్స్‌కి వెళ్ళే అవకాశం ఉంటుంది. ఇందుకు ఏయే మెలకువలు అనుసరించాలి? నిపుణుల సూచనలు ఇవిగో!

మెజారిటీ అభ్యర్థులు ఇటు గ్రూప్‌-2తో పాటు గ్రూప్‌-1కు కూడా సిద్ధం అవుతున్నారు. సివిల్స్‌ అభ్యర్థులు కూడా ప్రత్యామ్నాయంగా గ్రూప్‌-1ను లక్ష్యంగా నిర్ణయించుకోవడం, డీఎస్సీ పోటీ పరీక్షలో తగినన్ని పోస్టులు లేకపోవడం.. దీంతో చాలామంది గ్రూప్‌-1పై దృష్టి నిలిపారు. సచివాలయ ఉద్యోగాలకు ఎంపికైనవారు కెరియర్‌ నిర్మాణంలో భాగంగా కూడా గ్రూప్‌-1 రాస్తున్నారు. ఇలాంటి వివిధ కారణాల వల్ల ఈసారి ప్రిలిమినరీలో పోటీ తీవ్రత పెరిగిందని చెప్పవచ్చు. నోటిఫికేషన్‌లో ఇచ్చిన ఉద్యోగాల సంఖ్య కూడా తక్కువగా ఉండటంతో బాగా కష్టపడిన అభ్యర్థులే రాణించే వీలుంది. పైగా ప్రిలిమినరీలో రెండు పేపర్లు ఉండటం వల్ల కూడా చదవాల్సిన పరిధి, లోతు విస్తృతంగా ఉన్నాయని చెప్పవచ్చు. ఇటువంటి ప్రత్యేక పరిస్థితుల్లో మిగిలిన కొద్ది సమయాన్ని రివిజన్‌కి కేటాయించి స్కోరింగ్‌ అంశాలకు ప్రాముఖ్యం ఇచ్చి తయారైతే కావలసిన మార్కులు సాధించవచ్చు.

గ్రూప్‌-1లో ఉన్న రెండు పేపర్ల విధానంలో రాణించాలంటే కొన్ని ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలి. మిగిలి ఉన్న ఈ కొద్ది రోజుల్లో ఈ కింది అంశాలపై దృష్టి పెట్టి రివిజన్‌ చేయడం మంచిది.

గ్రూప్‌ 2 గుణపాఠం

ఆదివారం జరిగిన ఏపీపీఎస్‌సీ గ్రూప్‌-2 ప్రిలిమినరీ పరీక్షలో అభ్యర్థుల సమగ్ర సమాచార పరిజ్ఞానాన్ని పరిశీలించేలా ప్రశ్నలు ఇచ్చారు. ముఖ్యమైన చాప్టర్లను బిట్స్‌ చదివిన అభ్యర్థులకు భంగపాటు తప్పదు. పూర్తిగా బేసిక్స్‌ నుంచి అడ్వాన్స్‌డ్‌ వరకు అవగాహన పెంచుకున్న అభ్యర్థులకే అత్యధిక స్కోరుకు ఆస్కారముంది.

పేపర్‌ I

- పునశ్చరణంలో ప్రధానంగా భారతదేశ చరిత్ర, భౌగోళిక అంశాలు, ఆర్థిక, రాజ్యాంగ అంశాల బేసిక్స్‌ను పాఠశాల పుస్తకాల ఆధారంగా, విశ్వవిద్యాలయాల పుస్తకాల ఆధారంగా ఒకసారి రివిజన్‌ చేయాలి. చాలామంది అభ్యర్థులు ఈ బేసిక్స్‌లో బలహీనంగా ఉంటారు. అందువల్ల మార్కులు కోల్పోతూ ఉంటారు.
- భారత రాజ్యాంగ అంశాలకు సంబంధించి తాజా కోర్టు కేసులు, తాజా సవరణలు, కరెంట్‌ అంశాలను అనుసంధానం చేసుకోవటం ముఖ్యం.
- భారత ఆర్థిక వ్యవస్థకు సంబంధించినంతవరకు 2024- 25 మధ్యంతర బడ్జెట్‌ విడుదలైంది. ప్రభుత్వ ప్రాధాన్యాలు, వివిధ పథకాలకు కేటాయించిన నిధులు, దాంతోపాటు రాబోయే ఐదేళ్లకు సంబంధించిన కార్యాచరణ మొదలైన అంశాలపైనా దృష్టి నిలపటం సరైన నిర్ణయం. 2023-24 ఆర్థిక సర్వే అని ప్రత్యేకంగా సభలో ప్రవేశపెట్టకపోయినా దశాబ్ద కాలపు పరిణామాలను ఉటంకిస్తూ ఎన్డీఏ- యూపీఏ దశాబ్ద పాలనల మధ్య అంతరాలను ప్రస్తావిస్తూ ప్రవేశపెట్టిన ఆర్థిక సమీక్షలో అనేక తాజా సూచికలు, గణాంకాలు ప్రస్తావించారు. వాటిపైన దృష్టి నిలపటం మంచిది. అదే సందర్భంలో 2023- 24 బడ్జెట్‌ ప్రధాన గణాంకాలనూ ఓసారి మననం చేసుకుంటే మంచిది. ఇంధన, బ్యాంకింగ్‌ రంగాలు, కరెంట్‌ ఖాతాలో పరిణామాలు, వ్యవసాయ ప్రగతికి తీసుకుంటున్న చర్యలు మొదలైన సమీక్షించుకోవడం మేలు.
- భారతదేశ చరిత్ర- సంస్కృతి, భౌగోళిక అంశాలపై గత పరీక్షల్లో అడిగిన ప్రశ్నలను సాధన చేయటం మంచిది. దాదాపుగా అలాంటి ప్రశ్నలు వచ్చే అవకాశం ఎక్కువ. ఈ సబ్జెక్టులపై ప్రధానంగా ప్రభుత్వ ప్రచురణలు (తెలుగు అకాడమీ, పాఠశాల స్థాయి పుస్తకాలు) పేర్కొదగినవి. వాటిని ఒకసారి రివిజన్‌ చేసుకోవాలి.

పేపర్‌ 2

- ఈ పేపర్లో అత్యధికంగా 60 మార్కులు సాధారణ మానసిక సామర్థ్యాలు, మానసిక- పరిపాలన సామర్థ్యాలకు కేటాయించారు. ఈ విభాగాలను సరిగా అర్థం చేసుకోలేకపోతే కేవలం మెంటల్‌ ఎబిలిటీ మాత్రమే ప్రిపేరై బాగా సిద్ధమయ్యామని అనుకుంటే పరీక్ష హాల్లో ఇబ్బంది పడే అవకాశం ఉంది. పరిపాలన సామర్థ్యాల్లో నాయకత్వం, నిర్ణయీకరణం, ప్రసారం, సామూహిక సహకారం, ప్రేరణ మొదలైన నవి పరిగణిస్తారు. ఈ పాఠ్యాంశాలన్నీ దాదాపుగా సైద్ధాంతిక పరమైన అవగాహనతో ఉంటాయి. వీటిని ప్రశ్నల రూపంలో మార్చుకుని అధ్యయనం చేసుకుంటే తేలికగా సమాధానాల్ని గుర్తించే నైపుణ్యం అలవడుతుంది. ఇప్పటికే ఇదే సిలబస్‌తో జరిగిన ప్రశ్నపత్రాల పరిశీలన ద్వారా అవగాహన పెరుగుతుంది. ముఖ్యంగా ఆర్ట్స్‌ విద్యార్థులు ఈ విభాగంలో తడబడుతుంటారు. కానీ పట్టుదలగా కృషి చేస్తే మెయిన్స్‌ అర్హత సాధించటంలో ఈ మార్కులు చాలా ఉపయోగపడతాయి.
- సైన్స్‌ అండ్‌ టెక్నాలజీ విభాగానికి 30 మార్కులు. అడిగే ప్రశ్నల్లో దాదాపు 50 శాతం ప్రశ్నలు సాధారణ స్థాయిలోనే ఉంటాయి. గత ఆరు- ఎనిమిది నెలలుగా జరిగిన కరెంట్‌ అఫైర్స్‌తో సబ్జెక్టు అంశాల్ని అనుసంధానం చేసుకుంటే మేలు. శాస్త్ర సాంకేతిక ప్రగతి కోసం దేశంలో జరిగిన అవస్థాపన ఏర్పాటుతోపాటు కేంద్ర ప్రభుత్వ ప్రాధాన్య ధోరణి అర్థం చేసుకుంటే ఏ విభాగాలపై ప్రశ్నలు రావడానికి వీలుందో స్పష్టమవుతుంది.

ఇటీవలి కాలంలో గ్రీన్‌ ఎనర్జీకి ప్రాముఖ్యం పెరిగింది. దేశం రోదసీ రంగంలో సాధిస్తున్న ప్రగతి కూడా ముఖ్యమే. తాజా మధ్యంతర బడ్జెట్లో కూడా శాస్త్ర సాంకేతిక రంగ ప్రాధాన్యం.. దాని ద్వారా భవిష్యత్తును వెలుగుల్లోకి పయనింపజేసే ప్రయత్నాన్ని ప్రస్తావించారు. అలాంటి విధానపరమైన అంశాలూ, వాటి నేపథ్యాన్ని అర్థం చేసుకోవాలి. ఈ కొద్ది రోజుల్లో రెగ్యులర్‌గా ఉండే కంటెంట్‌తో పాటు ఈ దృక్కోణంలో కూడా తయారైతే మంచి మార్కులతో రాణించే అవకాశం ఉంటుంది.

- పేపర్‌ 2లో మరో 30 మార్కులున్న విభాగం- వర్తమాన విషయాలు. అంతర్జాతీయ, జాతీయ, ప్రాంతీయ అంశాలుగా చదవాల్సి ఉంటుంది. వర్తమాన అంశాలను అనుసంధానించుకుంటూనే జనరల్‌ నాలెడ్జ్‌ అంశాలను కూడా మననం చేసుకోవాలి. ఏపీపీఎస్‌సీ గత కొన్ని సంవత్సరాలుగా నిర్వహిస్తున్న పరీక్షల ధోరణిని పరిశీలిస్తే ఒక సంవత్సర కాలాన్ని పరిగణించి వర్తమాన అంశాలు చదువుకోవడం మంచిది. ముఖ్యంగా గత ఆరు నెలల కాలంలో ఎక్కువ ప్రశ్నలు అడగొచ్చు. ప్రాంతీయ స్థాయి వర్తమాన అంశాల నుంచి తక్కువ సంఖ్యలోనే ప్రశ్నలు రావచ్చు. సమయాభావం వల్ల ఏది వదిలేయాలి అనుకుంటే ప్రాంతీయ వర్తమానాంశాలకు తక్కువ ప్రాధాన్యం ఇవ్వొచ్చు.

ఇతరాలు

- ఇటీవల ఏపీపీఎస్‌సీ పరీక్షలలో సుదీర్ఘమైన ప్రశ్నలు అడుగుతున్నారు. ముందుగా అలాంటి ప్రశ్నల జోలికి వెళ్లకుండా బహుళైచ్ఛిక ప్రశ్నలు ప్రాక్టీస్‌ చేసి ఆ తర్వాత సమయ లభ్యతను బట్టి వాటిపై దృష్టి పెట్టండి.
- అనేక స్టేట్‌మెంట్స్‌ ఇచ్చి వాటిని అధ్యయనం చేసేందుకు ఎక్కువ సమయం పట్టేలా ప్రశ్నలు వస్తున్నాయి. వాటి విషయంలో కూడా జాగ్రత్త వహించాలి.
- అసర్షన్‌ - రీజన్‌ ప్రశ్నలు కూడా తరచూ ఇస్తున్నారు. అలాంటివాటిని ఎలా సాధన చేయాలి అనే ఆలోచనతో అధ్యయనం చేయాలి.

– కొడాలి భవానీ శంకర్

టెన్త్‌ మార్కులు తగ్గితే సమస్యేనా?

మెకానికల్‌ ఇంజినీరింగ్‌ డిప్లొమా 88.85 శాతం మార్కులతో పూర్తిచేశాను. ఇప్పుడు బీటెక్‌ చదువుతున్నాను. కొన్ని సమస్యలతో పదోతరగతి పూర్తిచేయడానికి మూడేళ్లు పట్టింది. టెన్త్‌లో నా గ్రేడ్‌ 4.8 మాత్రమే. విదేశాల్లో మాస్టర్స్‌ చేయాలంటే పదోతరగతిలో 60 శాతం మార్కులు ఉండాలని విన్నాను. దీంతో ఉద్యోగాన్వేషణలో ఏమైనా ఇబ్బందులు ఎదురవుతాయా? - బి.చరణ్‌

■ మీరు మెకానికల్‌ ఇంజినీరింగ్‌ డిప్లొమాను 88.85 శాతంతో పూర్తి చేసి బీటెక్‌ చేస్తున్నాను అన్నారు. ఇప్పుడు బీటెక్‌ని కూడా కనీసం 70 శాతం మార్కులతో పూర్తి చేయండి. ఆ తరువాత విదేశాల్లో ఎంఎస్‌ చేయడానికి అవసరమైన జీఆర్‌ఈ, టోఫెల్‌/ ఐఈఎల్‌ టీఎస్‌ లాంటి పరీక్షల్లో కూడా మంచి స్కోరు పొందండి. అప్పుడు మీ మొత్తం విద్యార్హతల్లో ఒక్క పదో తరగతిలోనే తక్కువ స్కోరు ఉంటుంది కాబట్టి, మీ ఎంఎస్‌ అడ్మిషన్‌కు ఎలాంటి ఇబ్బందీ ఉండదు. మీరు మంచి విదేశీ యూనివర్సిటీ నుంచి మంచి పర్సెంటేజ్‌తో ఎంఎస్‌ పూర్తి చేసి, ఆ కోర్సుకు సంబంధించిన విషయ పరిజ్ఞానం, నైపుణ్యాలు పొందినట్లయితే, మీ ఉద్యోగాన్వేషణలో ఎలాంటి ఇబ్బందులూ ఉండవు.

గతంలో తక్కువ మార్కులు వచ్చాయని బాధపడుతూ, వర్తమానంలో చదువుతున్న కోర్సును అశ్రద్ధ చేస్తూ, భవిష్యత్తుపై నమ్మకాన్ని కోల్పోకండి. విదేశీ యూనివర్సిటీలు, విదేశీ ఉద్యోగ సంస్థలు ఒక అభ్యర్థికి విద్యా, ఉద్యోగావకాశాలు కల్పించేప్పుడు మార్కుల కంటే ఎక్కువగా వ్యక్తిత్వం, ప్రేరణ, భవిష్యత్‌ ప్రణాళికలు, పోటీ పరీక్షల్లో వచ్చిన స్కోర్లు, రిఫరెన్స్‌ లెటర్స్‌, స్టేట్‌మెంట్‌ ఆఫ్‌ పర్పస్‌, ఎక్స్‌ట్రా కరిక్యులర్‌ యాక్టివిటీస్‌.. ఇవన్నీ మూల్యాంకనం చేసి అడ్మిషన్‌/ ఉద్యోగ అవకాశాలు కల్పిస్తారు. పదో తరగతిలో మీకు తక్కువ మార్కులు వచ్చాయన్నది పక్కన పెట్టి, ఇప్పుడు చదువుతున్న కోర్సుపై శ్రద్ధ పెట్టండి.

– ప్రొ. బెల్లంకొండ రాజశేఖర్‌,
కెరియర్‌ కౌన్సెలర్‌

ఆర్‌ఎఫ్‌సీఎల్‌లో నాన్‌-ఎగ్జిక్యూటివ్‌లు

రామగుండం ఫెర్టిలైజర్స్‌ అండ్‌ కెమికల్స్‌ లిమిటెడ్‌ (ఆర్‌ఎఫ్‌సీఎల్‌) 35 నాన్‌-ఎగ్జిక్యూటివ్‌ పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది. కంప్యూటర్‌ ఆధారిత పరీక్ష, ధ్రువపత్రాల పరిశీలన ఆధారంగా అభ్యర్థులను ఎంపిక చేస్తారు. తెలంగాణ, నోయిడాల్లోని ప్లాంట్లలో ఈ ఖాళీలు ఉన్నాయి. అభ్యర్థులు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలి.

మొత్తం 35 పోస్టుల్లో.. అన్‌రిజర్వ్‌డ్‌కు 23, ఎస్సీలకు 05, ఎస్టీలకు 01, ఓబీసీలకు 05, ఈడబ్ల్యూఎస్‌లకు 01 కేటాయించారు.

1. **జూనియర్‌ ఇంజినీరింగ్‌ అసిస్టెంట్‌ గ్రేడ్‌-2 (ప్రొడక్షన్‌)- 8:** ఫిజిక్స్‌, కెమిస్ట్రీ, మేథమెటిక్స్‌ సబ్జెక్టులతో బీఎస్సీ/ కెమికల్‌ ఇంజినీరింగ్‌/ టెక్నాలజీ డిప్లొమా పాసవ్వాలి. వయసు 18 నుంచి 30 ఏళ్ల మధ్య ఉండాలి.
2. **ఇంజినీరింగ్‌ అసిస్టెంట్‌ గ్రేడ్‌-2 (ప్రొడక్షన్‌)-2:** ఫిజిక్స్‌, కెమిస్ట్రీ, మ్యాథమెటిక్స్‌ సబ్జెక్టులతో బీఎస్సీ/ కెమికల్‌ ఇంజినీరింగ్‌/ టెక్నాలజీ డిప్లొమా పాసవ్వాలి. వయసు 18-40 ఏళ్లుండాలి. ఫెర్టిలైజర్స్‌/ కెమికల్‌/ పెట్రోకెమికల్‌/ హైడ్రోకార్బన్‌ పరిశ్రమలో 7 ఏళ్ల అనుభవం ఉండాలి.
3. **జూనియర్‌ ఇంజినీరింగ్‌ అసిస్టెంట్‌ గ్రేడ్‌-2 (మెకానికల్‌)-03:** మెకానికల్‌ ఇంజినీరింగ్‌/ టెక్నాలజీ డిప్లొమా పాసవ్వాలి. వయసు 18-30 సంవత్సరాలు ఉండాలి.
4. **జూనియర్‌ ఇంజినీరింగ్‌ అసిస్టెంట్‌ గ్రేడ్‌-2 (ఇన్‌స్ట్రుమెంటేషన్‌)-04:** ఇన్‌స్ట్రుమెంటేషన్‌/ఇన్‌స్ట్రుమెంటేషన్‌ అండ్‌ కంట్రోల్‌/ఎలక్ట్రానిక్స్‌ అండ్‌ ఇన్‌స్ట్రుమెంటేషన్‌ డిప్లొమా పాసవ్వాలి. వయసు 18-30 ఏళ్లు ఉండాలి.
5. **ఇంజినీరింగ్‌ అసిస్టెంట్‌ గ్రేడ్‌-2 (ఇన్‌స్ట్రుమెంటేషన్‌)-01:** ఇన్‌స్ట్రుమెంటేషన్‌/ ఇన్‌స్ట్రుమెంటేషన్‌ అండ్‌ కంట్రోల్‌/ ఎలక్ట్రానిక్స్‌ అండ్‌ ఇన్‌స్ట్రుమెంటేషన్‌ డిప్లొమా పాసవ్వాలి. ఫెర్టిలైజర్స్‌/ కెమికల్‌/ పెట్రోకెమికల్‌/ పవర్‌ జనరేషన్‌/ డిస్ట్రిబ్యూషన్‌ పరిశ్రమల్లో 7 ఏళ్ల ఉద్యోగానుభవం. వయసు 18-40 సంవత్సరాలు ఉండాలి.
6. **జూనియర్‌ ఇంజినీరింగ్‌ అసిస్టెంట్‌ గ్రేడ్‌-2 (కెమికల్‌ ల్యాబ్‌)-01:** కెమిస్ట్రీ ఒక సబ్జెక్టుగా బీఎస్సీ పాసవ్వాలి. వయసు 18-30 ఏళ్లు ఉండాలి.
7. **ఆఫీస్‌ అసిస్టెంట్‌- గ్రేడ్‌-3: 04:** ఏదైనా డిగ్రీ పాసవడంతోపాటు ఎంఎస్‌-ఆఫీస్‌లో నైపుణ్యం ఉండాలి. కంప్యూటర్‌ అప్లికేషన్‌లో సర్టిఫికెట్‌ కోర్సు పూర్తిచేసినవారికి ప్రాధాన్యం ఉంటుంది. వయసు 18-30 ఏళ్లు.

29.02.2024 నాటికి తగిన విద్యార్హతలు, అనుభవం ఉన్న అభ్యర్థులు మాత్రమే దరఖాస్తు చేయాలి. దరఖాస్తు ఫీజు రూ.200. ఎస్సీ/ ఎస్టీ/ పీడబ్ల్యూబీడీ/ ఎక్స్‌-సర్వీస్‌మెన్‌/ డిపార్ట్‌మెంటల్‌ అభ్యర్థులకు ఫీజు లేదు.

పరీక్షలో...

కంప్యూటర్‌ బేస్డ్‌ టెస్ట్‌ (సీబీటీ) ఆబ్జెక్టివ్‌ విధానంలో ఉంటుంది. ప్రశ్నపత్రం ఇంగ్లిష్‌, హిందీలో.. రెండు పార్ట్‌లుగా ఉంటుంది. వ్యవధి 2 గంటలు. మొత్తం 150 ప్రశ్నలు. ప్రతి ప్రశ్నకూ 1 మార్కు.

- పార్ట్‌-1లోని 100 ప్రశ్నలు పోస్టును బట్టి.. డిప్లొమా/ బీఎస్సీ/ డిగ్రీ స్థాయిలో ఉంటాయి. పార్ట్‌-2లోని 50 ప్రశ్నలు.. జనరల్‌ ఇంగ్లిష్‌, క్వాంటిటేటివ్‌ ఆప్టిట్యూడ్‌, రీజనింగ్‌ అండ్‌ జనరల్‌ నాలెడ్జ్‌/ అవేర్‌నెస్‌కు సంబంధించినవి ఇస్తారు.
- నెగిటివ్‌ మార్కింగ్‌ లేదు. కాబట్టి ఈ అవకాశాన్ని అభ్యర్థులు సద్వినియోగం చేసుకోవాలి. తెలిసిన ప్రశ్నలకు ముందుగా సమాధానాలను రాయాలి. తెలియనివాటికి సమయం తీసుకుని ఆలోచించి గుర్తించవచ్చు.
- సీబీటీలో సాధించిన మార్కులు, కేటగిరీల ఆధారంగా అభ్యర్థులను ఎంపిక చేస్తారు.
- అన్‌రిజర్వ్‌డ్‌/ ఎస్సీ/ ఎస్టీ/ ఓబీసీ/ ఈడబ్ల్యూఎస్‌ అభ్యర్థులకు వేర్వేరుగా మెరిట్‌ లిస్ట్‌ను తయారుచేస్తారు.
- ధ్రువపత్రాల పరిశీలన అనంతరం తుది ఎంపిక చేస్తారు.
- ఎంపిక చేసిన అభ్యర్థులను దేశంలో ఎక్కడైనా నియమించే అవకాశం ఉంటుంది.
- సీబీటీని ఏ తేదీన, ఎక్కడ నిర్వహించేదీ అడ్మిట్‌ కార్డ్‌ ద్వారా తెలియజేస్తారు. ఈ కార్డ్‌ను సంస్థ వెబ్‌సైట్‌ నుంచి డౌన్‌లోడ్‌ చేసుకోవాలి.. పోస్టులో పంపరు.
- తాజా సమాచారం కోసం అభ్యర్థులు తరచూ సంస్థ వెబ్‌సైట్‌ను సందర్శిస్తుండాలి.

తెలుగు రాష్ట్రాల్లో పరీక్ష కేంద్రాలు: హైదరాబాద్‌, కరీంనగర్‌, వరంగల్‌; కర్నూల్‌, విజయవాడ, విశాఖపట్నం

దరఖాస్తుకు చివరి తేదీ: 10.03.2024

వెబ్‌సైట్‌: https://www.rfcl.co.in/

తీర రక్షక దళంలో కమాండెంట్‌ కొలువు!

భారతీయ తీర రక్షక దళం అసిస్టెంట్‌ కమాండెంట్‌ పోస్టుల భర్తీకి ప్రకటన విడుదల చేసింది. గ్రాడ్యుయేట్లు వీటికి దరఖాస్తు చేసుకోవచ్చు. పరీక్ష, ఇంటర్వ్యూ, మెడికల్‌ టెస్టులతో నియామకాలుంటాయి. ఎంపికైనవాళ్లు గ్రూప్‌ ఎ గెజిటెడ్‌ ఆఫీసర్‌ హోదా పొందవచ్చు. ఆకర్షణీయ వేతనం, ప్రోత్సాహకాలూ అందుకోవచ్చు.

ఈ పోస్టులకు మహిళలూ అర్హులే. దాదాపు ఏటా ఈ ప్రకటన వెలువడుతుంది. ఆసక్తి ఉన్నవారు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలి. అర్హులకు ఆప్టిట్యూడ్‌ టెస్టు ఆబ్జెక్టివ్‌ తరహాలో ఆంగ్ల మాధ్యమంలో నిర్వహిస్తారు. ప్రశ్నపత్రానికి 400 మార్కులు. ప్రతి ప్రశ్నకు 4 మార్కులు చొప్పున మొత్తం వంద ప్రశ్నలు వస్తాయి. తప్పు సమాధానానికి ఒక మార్కు తగ్గిస్తారు. ఇంగ్లిష్‌, రీజనింగ్‌ అండ్‌ న్యూమరికల్‌ ఎబిలిటీ, జనరల్‌ సైన్స్‌ అండ్‌ మ్యాథమెటికల్‌ ఆప్టిట్యూడ్‌, జనరల్‌ నాలెడ్జ్‌ ఒక్కో విభాగంలోనూ 25 ప్రశ్నలు వస్తాయి. పరీక్ష వ్యవధి 2 గంటలు. ఇందులో అర్హత సాధించినవారికి స్టేజ్‌-2 పరీక్షలు నిర్వహిస్తారు. దానిలో భాగంగా కంప్యూటరైజ్డ్‌ కాగ్నిటివ్‌ బ్యాటరీ టెస్టు (సీసీబీటీ), పిక్చర్‌ పర్సెప్షన్‌ అండ్‌ డిస్కషన్‌ టెస్టు (పీపీఅండ్‌డీటీ) ఉంటాయి. సీసీబీటీ ఆంగ్ల మాధ్యమంలో, ఆబ్జెక్టివ్‌ తరహాలో నిర్వహిస్తారు. పీపీ అండ్‌ డీటీ కోసం ఆంగ్లం/ హిందీలో మాట్లాడాలి. స్టేజ్‌-2 అర్హత పరీక్ష మాత్రమే. ఇందులో ఎంపికైనవారికి స్టేజ్‌-3 నిర్వహిస్తారు. అందులో భాగంగా.. సైకలాజికల్‌ పరీక్షలు, గ్రూప్‌ టాస్క్‌, ఇంటర్వ్యూ ఉంటాయి. స్టేజ్‌-3లోనూ మెరిస్తే స్టేజ్‌-4లో మెడికల్‌ పరీక్షలు నిర్వహిస్తారు. అందులో విజయవంతమైతే స్టేజ్‌-5లో భాగంగా స్టేజ్‌-1, 3ల్లో సాధించిన మార్కుల ప్రకారం మెరిట్‌ లిస్టు తయారు చేసి, ఖాళీలకు అనుగుణంగా అర్హులను శిక్షణకు తీసుకుంటారు. ఉద్యోగానికి ఎంపికైనవారి వివరాలు కోస్టు గార్డు వెబ్‌సైట్‌లో ప్రకటిస్తారు.

ఉద్యోగంలో...

వీరికి ఐఎన్‌ఏ, ఎజిమాళలో 22 వారాల శిక్షణ నిర్వహిస్తారు. దాన్ని విజయవంతంగా శిక్షణ పూర్తిచేసుకున్నవారిని అసిస్టెంట్‌ కమాండెంట్‌ హోదాతో విధుల్లోకి తీసుకుంటారు. ఈ సమయంలో రూ.56,100 మూలవేతనం చెల్లిస్తారు. డీఏ, హెచ్‌ఆర్‌ఏ, ఇతర అలవెన్సులు అన్నీ కలిపి తొలి నెల నుంచే రూ.లక్షకు పైగా జీతం అందుకోవచ్చు. తక్కువ వ్యవధిలోనే డిప్యూటీ కమాండెంట్‌, కమాండెంట్‌ హోదాలు పొందవచ్చు. భారత సముద్ర తీరాన్ని కాపాడటం వీరి ప్రాథమిక విధి. అక్రమ చొరబాట్లను అడ్డుకోవాలి. ప్రమాదంలో చిక్కుకున్న మత్స్యకారులనూ రక్షించాలి. కింది స్థాయి ఉద్యోగులకు దిశానిర్దేశం చేయాలి.

అర్హతలు..

పోస్టు: అసిస్టెంట్‌ కమాండెంట్లు (గ్రూప్‌-ఎ గెజిటెడ్‌ ఆఫీసర్‌)

ముఖ్య వివరాలు

ఆన్‌లైన్‌ దరఖాస్తులు: మార్చి 6 సాయంత్రం 5:30 వరకు స్వీకరిస్తారు.
పరీక్ష ఫీజు: రూ.300. ఎస్సీ, ఎస్టీలు చెల్లించనవసరం లేదు.
పరీక్షలు: స్టేజ్‌-1 ఏప్రిల్‌, స్టేజ్‌-2 మే, స్టేజ్‌-3 జూన్‌-ఆగస్టు, స్టేజ్‌-4 జూన్‌-నవంబరు, స్టేజ్‌-5 డిసెంబరులో నిర్వహిస్తారు.
వెబ్‌సైట్‌: https://joinindiancoastguard.cdac.in/cgcat/

1) **జనరల్‌ డ్యూటీ ఖాళీలు: 50**
అర్హత: కనీసం 60 శాతం అగ్రిగేట్‌ మార్కులతో బ్యాచిలర్స్‌ డిగ్రీ ఉత్తీర్ణత. ఇంటర్మీడియట్‌లో మ్యాథమెటిక్స్‌, ఫిజిక్స్‌ సబ్జెక్టుల్లో 55 శాతం మార్కులు అవసరం.

2) **టెక్నికల్‌ (మెకానికల్‌, ఎలక్ట్రికల్‌, ఎలక్ట్రానిక్స్‌) ఖాళీలు: 20**
అర్హత: కనీసం 60శాతం అగ్రిగేట్‌ మార్కులతో నిర్దేశిత బ్రాంచీల్లో బీఈ/ బీటెక్‌ ఉత్తీర్ణత. అలాగే ఇంటర్‌ ఎంపీసీ లేదా డిప్లొమాలోనూ 55 శాతం మార్కులు ఉండాలి.
వయసు: పై రెండు పోస్టులకూ జులై 1, 2024 నాటికి 21 నుంచి 25 ఏళ్లలోపు ఉండాలి. అంటే 01.07.1999 - 30.06.2003 మధ్య జన్మించినవారు అర్హులు. ఎస్సీ, ఎస్టీలకు ఐదేళ్లు, ఓబీసీలకు మూడేళ్లు గరిష్ఠ వయసులో సడలింపులు వర్తిస్తాయి. 157 సెం.మీ. ఎత్తు, అందుకు తగ్గ బరువు ఉండాలి. ప్రస్తుతం చివరి ఏడాది కోర్సులు చదువుతోన్న విద్యార్థులూ దరఖాస్తు చేసుకోవచ్చు.

నోటీస్‌ బోర్డు

ప్రభుత్వ ఉద్యోగాలు

బెల్‌ పంచకులలో టెక్నీషియన్‌ పోస్టులు

హరియాణా రాష్ట్రం పంచకులలోని భారత్‌ ఎలక్ట్రానిక్స్‌ లిమిటెడ్‌ (బీఈఎల్‌)- శాశ్వత ప్రాతిపదికన 14 టెక్నీషియన్‌ (సి) పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
ట్రేడులు: ఎలక్ట్రానిక్‌ మెకానిక్‌, ఎలక్ట్రికల్‌, ఫిట్టర్‌, డ్రాఫ్ట్స్‌మ్యాన్‌.
అర్హత: ఎస్ఎస్ఎల్‌సీ, సంబంధిత ట్రేడులో ఐటీఐ.
వేతనం: నెలకు రూ.21,500 నుంచి రూ.82,000.
వయసు: 28 ఏళ్ల మించకూడదు.
ఎంపిక: రాత పరీక్ష, ధ్రువపత్రాల పరిశీలన ఆధారంగా. **దరఖాస్తు రుసుము:** జనరల్‌/ ఓబీసీ/ ఈడబ్ల్యూఎస్‌ కేటగిరీకి రూ.250. ఎస్సీ/ ఎస్టీ/ దివ్యాంగులు/ ఎక్స్‌ సర్వీస్‌మెన్‌ అభ్యర్థులకు మినహాయింపు ఉంది.
ఆన్‌లైన్‌ దరఖాస్తుకు చివరి తేదీ: 13-03-2024.
వెబ్‌సైట్‌ : https://bel india.in

వాక్‌-ఇన్‌

ఐఐఎంఆర్‌, రాజేంద్రనగర్‌లో..

హైదరాబాద్‌ రాజేంద్రనగర్‌లోని ఇండియన్‌ ఇన్‌స్టిట్యూట్‌ ఆఫ్‌ మిల్లెట్స్‌ రిసెర్చ్‌- తాత్కాలిక ప్రాతిపదికన 31 ప్రాజెక్టు పోస్టుల భర్తీకి ఇంటర్వ్యూలు నిర్వహిస్తోంది.
1. **సీనియర్‌ రిసెర్చ్‌ ఫెలో (ఎస్‌ఆర్‌ఎఫ్‌)**
2. **యంగ్‌ ప్రొఫెషనల్‌-II**
3. **యంగ్‌ ప్రొఫెషనల్‌-I**

విభాగాలు: ఎక్స్‌టెన్షన్‌, బయో-కెమిస్ట్రీ, పాథాలజీ, ఫిజియాలజీ, ఎంటమాలజీ, ఎకనామిక్స్‌ లేదా అగ్రి-బిజినెస్‌, సోషల్‌ అండ్‌ డిజిటల్‌ మీడియా, ప్రాజెక్ట్‌ మేనేజ్‌మెంట్‌, జెనోమిక్స్‌ అండ్‌ ఫంక్షనల్‌ జెనోమిక్స్‌, మాలిక్యులర్‌ బ్రీడింగ్‌, బయోఇన్ఫర్మేటిక్స్‌, జెనోమిక్స్‌, ఫంక్షనల్‌ జెనోమిక్స్‌ అండ్‌ మాలిక్యులర్‌ బ్రీడింగ్‌, జీన్‌ ఎడిటింగ్‌, సీడ్‌ టెక్నాలజీ, ప్రాజెక్ట్‌ మేనేజ్‌మెంట్‌.
అర్హతలు: సంబంధిత విభాగంలో డిగ్రీ, పీజీ, పీహెచ్‌డీ/ నెట్‌తో పాటు పని అనుభవం.
వయసు: ఎస్‌ఆర్‌ఎఫ్‌ పోస్టుకు పురుషులకు 35 ఏళ్లు, మహిళలకు 40 మించకూడదు. వైపీ పోస్టుకు 45 ఏళ్లు మించకూడదు.
దరఖాస్తులు పంపాల్సిన ఈ-మెయిల్‌: globalcoemillets@millets.res.in
దరఖాస్తుకు చివరి తేదీ: 05-03-2024.
ఇంటర్వ్యూ విధానం: ఫిజికల్‌/ వర్చువల్‌.
ఇంటర్వ్యూ తేదీలు: మార్చి 11, 12, 15.
ప్రదేశం: ఇండియన్‌ ఇన్‌స్టిట్యూట్‌ మిల్లెట్స్‌ రిసెర్చ్‌, హైదరాబాద్‌.
వెబ్‌సైట్‌: https://www.millets.res.in/

హైదరాబాద్‌లో రిజల్‌లో

I. వీడియో ఎడిటింగ్‌/ మేకింగ్
స్టైపెండ్‌: నెలకు రూ.15,000
దరఖాస్తు గడువు: మార్చి 4
అర్హతలు: అడోబ్‌ క్రియేటివ్‌ సూట్‌, వీడియో మేకింగ్‌, ఇంగ్లిష్‌ మాట్లాడటం, రాయడంలో నైపుణ్యం
internshala.com/i/79a580

2. కస్టమర్‌ సర్వీస్‌
స్టైపెండ్‌: నెలకు రూ.15,000
దరఖాస్తు గడువు: ఫిబ్రవరి 29
అర్హతలు: ఎఫెక్టివ్‌ కమ్యూనికేషన్‌, ఈమెయిల్‌ మార్కెటింగ్‌, ఇంగ్లిష్‌ మ

గ్రూప్-1కు ఇదిగో వ్యూహం!

టీఎస్‌పీఎస్‌సీ 563 గ్రూప్- I ఉద్యోగాలతో కొత్త నోటిఫికేషన్ విడుదల చేసింది. ప్రిలిమినరీ పరీక్షను మే లేదా జూన్ నెలలో నిర్వహిస్తామనీ, మెయిన్స్ సెప్టెంబర్ లేదా అక్టోబర్‌లో ఉంటాయని నోటిఫికేషన్‌లో పేర్కొన్నారు. అయితే ప్రస్తుత పరిస్థితులను గమనిస్తే ప్రిలిమినరీ జూన్ నెలలో జరిగే అవకాశాలు ఎక్కువగా కనిపిస్తున్నాయి. దీనికి పకడ్బందీ ప్రణాళిక ఎలా వేసుకోవాలో తెలుసుకుందాం!

ప్రకటించిన 563 ఉద్యోగాలకు గాను దాదాపు 200కి పైగా మంచి కెరియర్ ఉండే పోస్టులు ఉండటం విశేషం. అందువల్ల సివిల్స్ రాసే అభ్యర్థులతో పాటు సీనియర్ అభ్యర్థులు, తాజా అభ్యర్థులు పోటీ క్షేత్రంలో దీటుగా పోటీ పడే అవకాశాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి.

దీనికి తోడు యూనిఫాం ఉద్యోగాలు తప్ప మిగతా ఉద్యోగాలు అన్నిటికీ గరిష్ఠ వయసు 46 సంవత్సరాలుగా పేర్కొనడంతో ఆశలు పెట్టుకున్న అభ్యర్థులందరికీ అవకాశాలు ఏర్పడినట్లు అయింది. అదేవిధంగా పాత ఉద్యోగాలు.. కొత్త ఉద్యోగాలపై తాజా అభ్యర్థులకు కూడా అవకాశం ఉండటంతో పోటీ తీవ్రంగా ఉండే అవకాశం ఉంది. ఇటువంటి నేపథ్యంలో వివిధ రకాల అభ్యర్థులు ఏ విధమైన ప్రణాళిక అనుసరించాలో పరిశీలిద్దాం.

తాజా అభ్యర్థులు

19-2-24 నాటికి డిగ్రీ పాసైన అందరూ అర్హులే అని నిర్ణయించడంతో ఇటీవల పాస్ అయిన అభ్యర్థులు అందరూ కూడా గ్రూప్-1 పరీక్షను రాయవచ్చు. గ్రాడ్యుయేషన్ పాస్ అయి ఉండాలి గానీ ఫస్ట్ క్లాస్ లాంటి నిబంధనలు ఏమీ లేవు. అందువల్ల గ్రాడ్యుయేషన్ అర్హత 19-2-24 నాటికి పొందిన ప్రతి ఒక్కరూ ఈ పరీక్ష రాయవచ్చు.

తాజా అభ్యర్థులు ముందుగా ప్రిలిమినరీ పరీక్షపై పట్టు సాధించాలి. జూన్ నాటికి పరీక్ష జరిగే అవకాశం ఉన్నందున పూర్తి సమయాన్ని ప్రిపరేషనుకు వినియోగించినప్పుడే మెయిన్స్ అవకాశాలు ఉంటాయి. అందువల్ల ప్రిలిమినరీలోని 13 విభాగాలను చదవాల్సి ఉంటుంది. అందులో స్కోరింగ్ విభాగాలైన పాలిటీ, మెంటల్ ఎబిలిటీ, జాగ్రఫీ, కరెంట్ అఫైర్స్, చరిత్ర మొదలైన అంశాల్ని లోతుగా చదవాలి. మిగతా విషయాలపై కూడా స్థూల అవగాహన ఏర్పరచుకోవాలి. పరీక్షకు ముఖ్యమైన అంశాలను గుర్తించి తయారవడం ద్వారా మెరుగైన ఫలితాలు వస్తాయి. అదే సందర్భంలో ప్రిలిమినరీలో చదివే అనేక అంశాలు మెయిన్స్‌లో సమాధానం రాసేందుకు కావలసిన బేసిక్స్‌నూ, విషయ అవగాహననూ ఏర్పరుస్తాయి. ఇది గమనించి ప్రిలిమినరీని నిర్లక్ష్యం చేయకుండా ఎక్కువ సమయం కేటాయిస్తే అది తెలివైన నిర్ణయం అవుతుంది.

ప్రిలిమినరీలో స్కోరును పెంచుకునేందుకూ, మెయిన్స్‌లో బాగా రాణించేందుకూ తప్పనిసరిగా దృష్టి పెట్టాల్సిన అంశాలు- తెలంగాణ జాగ్రఫీ, తెలంగాణ సమాజం- సంస్కృతి, వారసత్వం, కళలు, తెలంగాణ పాలసీలు మొదలైనవి. వీటిని ప్రిలిమినరీతో పాటు మెయిన్స్‌కు అనుసంధానం చేసుకునే విధంగా అధ్యయన ప్రణాళిక అవసరం.

మెయిన్స్‌లో పేపర్ల వారీగా ఇప్పుడే ప్రిపేర్ అవ్వాలా వద్దా అనేది ఈ సందర్భంలో వచ్చే ఒక సందేహం. ఒక పేపర్‌లో ఉండే మొత్తం సిలబస్‌ని పరిశీలించుకుని అందులో ఏ అంశాలు ప్రిలిమినరీతో ముడిపడి ఉన్నాయో వాటిని ప్రిలిమ్స్, మెయిన్స్ కోణంలో ప్రిపేర్ అవటం సమంజసం. ఎందుకంటే ప్రిలిమ్స్‌కూ, మెయిన్స్‌కూ మధ్య మూడు నెలల సమయం మాత్రమే ఉండే అవకాశం ఉంది.

ఇలాంటప్పుడు మూడు నెలల్లో 6 పేపర్లను మెయిన్స్ కోణంలో చదవడం నిజంగా కష్టమైన విషయమే. మెయిన్స్‌లో ఆన్సర్ రాసే విధానంపై పట్టు దొరకాలంటే ఇప్పటినుంచి ప్రిలిమినరీతో సంబంధమున్న మెయిన్స్ టాపిక్స్‌ని ప్రిలిమ్స్ మెయిన్స్ ఇంటిగ్రేటెడ్ పద్ధతిలో చదువుకోవటం మంచిది. అదేవిధంగా పాత ప్రశ్నపత్రాలు తీసుకుని ప్రిలిమినరీ బిట్స్ అయినా మెయిన్స్ ప్రశ్నలు.. అందుకు తగిన రీతిలో రాసే సమాధానంపై అవగాహన పెంచుకోవడం సరైన కాలంలో సరైన నిర్ణయం అవుతుంది.

సీనియర్లు

సివిల్స్ ప్రిపేర్ అవుతూ ఇటు గ్రూప్-1 రాయాలనుకునే వర్గం. వీరు సివిల్స్‌లో రెండు మూడు సంవత్సరాలుగా కష్టపడుతూ సివిల్స్‌కి ప్రత్యామ్నాయంగా గ్రూప్-1 పరీక్ష ఎంచుకుంటారు. ఇలాంటి వారు ఈ సంవత్సరం అక్టోబర్ లోపుగా ప్రిలిమినరీ, మెయిన్స్ పూర్తి అవుతాయి కాబట్టి అటు సివిల్స్‌పై దృష్టి పెట్టాలా.. ఇటు గ్రూప్-1పై దృష్టి పెట్టాలా అనే మీమాంసతో ఉంటారు. ఇలాంటి అభ్యర్థులు నిష్పక్షపాతంగా సివిల్స్‌లో విజయావకాశాలను ఒకసారి ధ్రువీకరించుకుని ఏదో ఒకటి ఎంపిక చేసుకోవడం సబబు. వాళ్లకి మిగిలిన ప్రయత్నాలు, గతంలో రాసిన మెయిన్స్ అనుభవాలు ఈ సందర్భంగా సమీక్షించుకుని రాష్ట్ర గ్రూప్-1పై దృష్టి నిలపటం హేతుబద్ధమైన విషయం.

ఒకవేళ సివిల్స్‌ని తాజాగా ప్రయత్నిద్దామనుకునే అభ్యర్థులు ఈ సంవత్సరానికి గ్రూప్-1కే పరిమితమై ప్రిపేర్ అవ్వటం మంచి నిర్ణయమే! సమాధానాలు రాసేటప్పుడు సివిల్స్ సమాధానాలు కొంత స్థానికీకరణం చెందాల్సి ఉంటుంది. ఇది కంటెంట్‌లో కావచ్చు, రాసే సమాధాన పద్ధతిలో కావచ్చు. సివిల్స్ పరీక్షలకూ, గ్రూప్-1 పరీక్షలకూ మెయిన్స్‌లో రాసే విధానంలో కొన్ని స్పష్టమైన తేడాలు ఉన్నాయి. వాటిని అర్థం చేసుకొని సాధన చేసేందుకు ప్రణాళిక రచించుకోవాలి.

– కొడాలి భవానీ శంకర్

సీనియర్ అభ్యర్థులు

సీనియర్ అభ్యర్థుల్లో అందరికీ ఒకే రకమైన పరిస్థితులు లేవు. వారిలో కూడా చాలా భిన్నత్వాలు కనిపిస్తున్నాయి.

ప్రిలిమినరీనీ, మెయిన్స్‌నీ గత కొన్ని సంవత్సరాలుగా చదువుతూ విపరీతమైన పట్టు కలిగిన అభ్యర్థులు ఒక రకం. ఇలాంటి అభ్యర్థులు కంటెంట్ పరంగా చాలా బలంగా ఉంటారు. కాబట్టి ప్రిలిమినరీ 45 రోజుల ముందు వరకు మెయిన్స్ ప్రశ్నలకు సమాధానాలు రాస్తూ సరైన రీతిలో సమాధానాలు ఉన్నాయా లేవా అని మరింతగా సాన పెట్టుకోవడం అవసరం. అనేక సబ్జెక్టుల్లో గత సంవత్సర కాలంలో వచ్చిన మార్పులను కూడా అర్థం చేసుకుని సమాధానాల్లో ఇంటిగ్రేట్ చేసుకునేందుకు ఇది ఒక మంచి అవకాశం. అందువల్ల సరైన గైడెన్స్ పొందుతూ సమాధానాన్ని మూల్యాంకనం చేయించుకుని లోపాలను సరిదిద్దుకోవాలి. ఇలా చేయగలిగితే రాష్ట్రస్థాయి ఉన్నత ఉద్యోగాల్లో చేరటం ఖాయమైనట్లే.

గత ఒకటిన్నర సంవత్సరాలుగా సిద్ధమవుతున్న అభ్యర్థులు మరొక రకం. వీరికి కూడా మెయిన్స్‌పై మంచి పట్టే ఉంటుంది కానీ పూర్తి పరిపక్వత స్థాయి పట్టు ఉండదు. అందువల్ల ఈ తరహా అభ్యర్థులు ప్రిలిమినరీ పరీక్ష 45 రోజులు ముందు వరకు మెయిన్స్ కంటెంట్‌పై అధిక దృష్టి నిలుపుతూ టెస్టులు ప్రాక్టీస్ చేయటం మంచిది. అంటే కంటెంట్ మెరుగుదల ఉండాలి. వివరణాత్మక ప్రశ్నలకు సమాధాన నిపుణత కలిగి ఉండాలి. అందుకోసం ఈ సమయాన్ని వినియోగించుకోవడం మంచిది.

సీనియర్లలో మరొక రకం- అటు

కెరియర్ కౌన్సెలింగ్

టెన్త్ మార్కులు తగ్గితే సమస్యేనా?

మెకానికల్ ఇంజినీరింగ్ డిప్లొమా 88.85 శాతం మార్కులతో పూర్తిచేశాను. ఇప్పుడు బీటెక్ చదువుతున్నాను. కొన్ని సమస్యలతో పదోతరగతి పూర్తిచేయడానికి మూడేళ్లు పట్టింది. టెన్త్‌లో నా గ్రేడ్ 4.8 మాత్రమే. విదేశాల్లో మాస్టర్స్ చేయాలంటే పదోతరగతిలో 60 శాతం మార్కులు ఉండాలని విన్నాను. దీంతో ఉద్యోగాన్వేషణలో ఏమైనా ఇబ్బందులు ఎదురవుతాయా? - బి.చరణ్

■ మీరు మెకానికల్ ఇంజినీరింగ్ డిప్లొమాను 88.85 శాతంతో పూర్తి చేసి బీటెక్ చేస్తున్నాను అన్నారు. ఇప్పుడు బీటెక్‌ని కూడా కనీసం 70 శాతం మార్కులతో పూర్తి చేయండి. ఆ తరువాత విదేశాల్లో ఎంఎస్ చేయడానికి అవసరమైన జీఆర్ఈ, టోఫెల్/ ఐఈఎల్ టీఎస్ లాంటి పరీక్షల్లో కూడా మంచి స్కోరు పొందండి. అప్పుడు మీ మొత్తం విద్యార్హతల్లో ఒక్క పదో తరగతిలోనే తక్కువ స్కోరు ఉంటుంది కాబట్టి, మీ ఎంఎస్ అడ్మిషన్‌కు ఎలాంటి ఇబ్బందీ ఉండదు. మీరు మంచి విదేశీ యూనివర్సిటీ నుంచి మంచి పర్సెంటేజ్‌తో ఎంఎస్ పూర్తి చేసి, ఆ కోర్సుకు సంబంధించిన విషయ పరిజ్ఞానం, నైపుణ్యాలు పొందినట్లయితే, మీ ఉద్యోగాన్వేషణలో ఎలాంటి ఇబ్బందులూ ఉండవు.

గతంలో తక్కువ మార్కులు వచ్చాయని బాధపడుతూ, వర్తమానంలో చదువుతున్న కోర్సును అశ్రద్ధ చేస్తూ, భవిష్యత్తుపై నమ్మకాన్ని కోల్పోకండి. విదేశీ యూనివర్సిటీలు, విదేశీ ఉద్యోగ సంస్థలు ఒక అభ్యర్థికి విద్యా, ఉద్యోగావకాశాలు కల్పించేప్పుడు మార్కుల కంటే ఎక్కువగా వ్యక్తిత్వం, ప్రేరణ, భవిష్యత్ ప్రణాళికలు, పోటీ పరీక్షలో వచ్చిన స్కోర్లు, రిఫరెన్స్ లెటర్స్, స్టేట్‌మెంట్ ఆఫ్ పర్పస్, ఎక్స్‌ట్రా కరిక్యులర్ యాక్టివిటీస్.. ఇవన్నీ మూల్యాంకనం చేసి అడ్మిషన్/ ఉద్యోగ అవకాశాలు కల్పిస్తారు. పదో తరగతిలో మీకు తక్కువ మార్కులు వచ్చాయన్నది పక్కన పెట్టి, ఇప్పుడు చదువుతున్న కోర్సుపై శ్రద్ధ పెట్టండి.

– ప్రొ. బెల్లంకొండ రాజశేఖర్, కెరియర్ కౌన్సెలర్

ఆర్ఎఫ్‌సీఎల్‌లో నాన్-ఎగ్జిక్యూటివ్‌లు

రామగుండం ఫెర్టిలైజర్స్ అండ్ కెమికల్స్ లిమిటెడ్ (ఆర్ఎఫ్‌సీఎల్) 35 నాన్-ఎగ్జిక్యూటివ్ పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది. కంప్యూటర్ ఆధారిత పరీక్ష, ధ్రువపత్రాల పరిశీలన ఆధారంగా అభ్యర్థులను ఎంపిక చేస్తారు. తెలంగాణ, నోయిడాల్లోని ప్లాంట్లలో ఈ ఖాళీలు ఉన్నాయి. అభ్యర్థులు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలి.

మొత్తం 35 పోస్టుల్లో.. అన్‌రిజర్వ్‌డ్‌కు 23, ఎస్సీలకు 05, ఎస్టీలకు 01, ఓబీసీలకు 05, ఈడబ్ల్యూఎస్‌లకు 01 కేటాయించారు.

1. జూనియర్ ఇంజినీరింగ్ అసిస్టెంట్ గ్రేడ్-2 (ప్రొడక్షన్)- 8: ఫిజిక్స్, కెమిస్ట్రీ, మేథమెటిక్స్ సబ్జెక్టులతో బీఎస్సీ/ కెమికల్ ఇంజినీరింగ్/ టెక్నాలజీ డిప్లొమా పాసవ్వాలి. వయసు 18 నుంచి 30 ఏళ్ల మధ్య ఉండాలి.

2. ఇంజినీరింగ్ అసిస్టెంట్ గ్రేడ్-2 (ప్రొడక్షన్)-2: ఫిజిక్స్, కెమిస్ట్రీ, మ్యాథమెటిక్స్ సబ్జెక్టులతో బీఎస్సీ/ కెమికల్ ఇంజినీరింగ్/ టెక్నాలజీ డిప్లొమా పాసవ్వాలి. వయసు 18-40 ఏళ్లుండాలి. ఫెర్టిలైజర్స్/ కెమికల్/ పెట్రోకెమికల్/ హైడ్రోకార్బన్ పరిశ్రమలో 7 ఏళ్ల అనుభవం ఉండాలి.

3. జూనియర్ ఇంజినీరింగ్ అసిస్టెంట్ గ్రేడ్-2 (మెకానికల్)-03: మెకానికల్ ఇంజినీరింగ్/ టెక్నాలజీ డిప్లొమా పాసవ్వాలి. వయసు 18-30 సంవత్సరాలు ఉండాలి.

4. జూనియర్ ఇంజినీరింగ్ అసిస్టెంట్ గ్రేడ్-2 (ఇన్‌స్ట్రుమెంటేషన్)-04: ఇన్‌స్ట్రుమెంటేషన్/ఇన్‌స్ట్రుమెంటేషన్ అండ్ కంట్రోల్/ఎలక్ట్రానిక్స్ అండ్ ఇన్‌స్ట్రుమెంటేషన్ డిప్లొమా పాసవ్వాలి. వయసు 18-30 ఏళ్ల ఉండాలి.

5. ఇంజినీరింగ్ అసిస్టెంట్ గ్రేడ్-2 (ఇన్‌స్ట్రుమెంటేషన్)-01: ఇన్‌స్ట్రుమెంటేషన్/ ఇన్‌స్ట్రుమెంటేషన్ అండ్ కంట్రోల్/ ఎలక్ట్రానిక్స్ అండ్ ఇన్‌స్ట్రుమెంటేషన్ డిప్లొమా పాసవ్వాలి. ఫెర్టిలైజర్స్/ కెమికల్/ పెట్రోకెమికల్/ పవర్ జనరేషన్/ డిస్ట్రిబ్యూషన్ పరిశ్రమల్లో 7 ఏళ్ల ఉద్యోగానుభవం. వయసు 18-40 సంవత్సరాలు ఉండాలి.

6. జూనియర్ ఇంజినీరింగ్ అసిస్టెంట్ గ్రేడ్-2 (కెమికల్ ల్యాబ్)-01: కెమిస్ట్రీ ఒక సబ్జెక్టుగా బీఎస్సీ పాసవ్వాలి. వయసు 18-30 ఏళ్ల ఉండాలి.

7. ఆఫీస్ అసిస్టెంట్- గ్రేడ్-3: 04: ఏదైనా డిగ్రీ పాసవడంతోపాటు ఎంఎస్-ఆఫీస్‌లో నైపుణ్యం ఉండాలి. కంప్యూటర్ అప్లికేషన్‌లో సర్టిఫికెట్ కోర్సు పూర్తిచేసినవారికి ప్రాధాన్యం ఉంటుంది. వయసు 18-30 ఏళ్ల.

29.02.2024 నాటికి తగిన విద్యార్హతలు, అనుభవం ఉన్న అభ్యర్థులు మాత్రమే దరఖాస్తు చేయాలి. దరఖాస్తు ఫీజు రూ.200. ఎస్సీ/ ఎస్టీ/ పీడబ్ల్యూబీడీ/ ఎక్స్-సర్వీస్‌మెన్/ డిపార్ట్‌మెంటల్ అభ్యర్థులకు ఫీజు లేదు.

పరీక్షలో...

కంప్యూటర్ బేస్డ్ టెస్ట్ (సీబీటీ) ఆబ్జెక్టివ్ విధానంలో ఉంటుంది. ప్రశ్నపత్రం ఇంగ్లిష్, హిందీలో.. రెండు పార్ట్‌లుగా ఉంటుంది. వ్యవధి 2 గంటలు. మొత్తం 150 ప్రశ్నలు. ప్రతి ప్రశ్నకూ 1 మార్కు.

- పార్ట్-1లోని 100 ప్రశ్నలు పోస్టును బట్టి.. డిప్లొమా/ బీఎస్సీ/ డిగ్రీ స్థాయిలో ఉంటాయి. పార్ట్-2లోని 50 ప్రశ్నలు.. జనరల్ ఇంగ్లిష్, క్వాంటిటేటివ్ ఆప్టిట్యూడ్, రీజనింగ్ అండ్ జనరల్ నాలెడ్జ్/ అవేర్‌నెస్‌కు సంబంధించినవి ఇస్తారు.
- నెగిటివ్ మార్కింగ్ లేదు. కాబట్టి ఈ అవకాశాన్ని అభ్యర్థులు సద్వినియోగం చేసుకోవాలి. తెలిసిన ప్రశ్నలకు ముందుగా సమాధానాలను రాయాలి. తెలియనివాటికి సమయం తీసుకుని ఆలోచించి గుర్తించవచ్చు.
- సీబీటీలో సాధించిన మార్కులు, కేటగిరీల ఆధారంగా అభ్యర్థులను ఎంపిక చేస్తారు.
- అన్‌రిజర్వ్‌డ్/ ఎస్సీ/ ఎస్టీ/ ఓబీసీ/ ఈడబ్ల్యూఎస్ అభ్యర్థులకు వేర్వేరుగా మెరిట్ లిస్ట్‌ను తయారుచేస్తారు.
- ధ్రువపత్రాల పరిశీలన అనంతరం తుది ఎంపిక చేస్తారు.
- ఎంపిక చేసిన అభ్యర్థులను దేశంలో ఎక్కడైనా నియమించే అవకాశం ఉంటుంది.
- సీబీటీని ఏ తేదీన, ఎక్కడ నిర్వహించేదీ అడ్మిట్ కార్డ్ ద్వారా తెలియజేస్తారు. ఈ కార్డ్‌ను సంస్థ వెబ్‌సైట్ నుంచి డౌన్‌లోడ్ చేసుకోవాలి.. పోస్టులో పంపరు.
- తాజా సమాచారం కోసం అభ్యర్థులు తరచూ సంస్థ వెబ్‌సైట్‌ను సందర్శిస్తుండాలి.

తెలుగు రాష్ట్రాల్లో పరీక్ష కేంద్రాలు: హైదరాబాద్, కరీంనగర్, వరంగల్; కర్నూల్, విజయవాడ, విశాఖపట్నం

దరఖాస్తుకు చివరి తేదీ: 10.03.2024

వెబ్‌సైట్: https://www.rfcl.co.in/

తీర రక్షక దళంలో కమాండెంట్ కొలువు!

భారతీయ తీర రక్షక దళం అసిస్టెంట్ కమాండెంట్ పోస్టుల భర్తీకి ప్రకటన విడుదల చేసింది. గ్రాడ్యుయేట్లు వీటికి దరఖాస్తు చేసుకోవచ్చు. పరీక్ష, ఇంటర్వ్యూ, మెడికల్ టెస్టులతో నియామకాలుంటాయి. ఎంపికైనవాళ్లు గ్రూప్ ఎ గెజిటెడ్ ఆఫీసర్ హోదా పొందవచ్చు. ఆకర్షణీయ వేతనం, ప్రోత్సాహకాలూ అందుకోవచ్చు.

ఈ పోస్టులకు మహిళలూ అర్హులే. దాదాపు ఏటా ఈ ప్రకటన వెలువడుతుంది. ఆసక్తి ఉన్నవారు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలి. అర్హులకు ఆప్టిట్యూడ్ టెస్టు ఆబ్జెక్టివ్ తరహాలో ఆంగ్ల మాధ్యమంలో నిర్వహిస్తారు. ప్రశ్నపత్రానికి 400 మార్కులు. ప్రతి ప్రశ్నకు 4 మార్కులు చొప్పున మొత్తం వంద ప్రశ్నలు వస్తాయి. తప్పు సమాధానానికి ఒక మార్కు తగ్గిస్తారు. ఇంగ్లిష్, రీజనింగ్ అండ్ న్యూమరికల్ ఎబిలిటీ, జనరల్ సైన్స్ అండ్ మ్యాథమెటికల్ ఆప్టిట్యూడ్, జనరల్ నాలెడ్జ్ ఒక్కో విభాగంలోనూ 25 ప్రశ్నలు వస్తాయి. పరీక్ష వ్యవధి 2 గంటలు. ఇందులో అర్హత సాధించినవారికి స్టేజ్-2 పరీక్షలు నిర్వహిస్తారు. దానిలో భాగంగా కంప్యూటరైజ్డ్ కాగ్నిటివ్ బ్యాటరీ టెస్టు (సీసీబీటీ), పిక్చర్ పర్సెప్షన్ అండ్ డిస్కషన్ టెస్టు (పీపీఅండ్‌డీటీ) ఉంటాయి. సీసీబీటీ ఆంగ్ల మాధ్యమంలో, ఆబ్జెక్టివ్ తరహాలో నిర్వహిస్తారు. పీపీ అండ్ డీటీ కోసం ఆంగ్లం/ హిందీలో మాట్లాడాలి. స్టేజ్-2 అర్హత పరీక్ష మాత్రమే. ఇందులో ఎంపికైనవారికి స్టేజ్-3 నిర్వహిస్తారు. అందులో భాగంగా.. సైకలాజికల్ పరీక్షలు, గ్రూప్ టాస్క్, ఇంటర్వ్యూ ఉంటాయి. స్టేజ్-3లోనూ మెరిస్తే స్టేజ్-4లో మెడికల్ పరీక్షలు నిర్వహిస్తారు. అందులో విజయవంతమైతే స్టేజ్-5లో భాగంగా స్టేజ్-1, 3ల్లో సాధించిన మార్కుల ప్రకారం మెరిట్ లిస్టు తయారు చేసి, ఖాళీలకు అనుగుణంగా అర్హులను శిక్షణకు తీసుకుంటారు. ఉద్యోగానికి ఎంపికైనవారి వివరాలు కోస్టు గార్డు వెబ్‌సైట్‌లో ప్రకటిస్తారు.

ఉద్యోగంలో...

వీరికి ఐఎన్ఏ, ఎజిమాలలో 22 వారాల శిక్షణ నిర్వహిస్తారు. దాన్ని విజయవంతంగా శిక్షణ పూర్తిచేసుకున్నవారిని అసిస్టెంట్ కమాండెంట్ హోదాతో విధుల్లోకి తీసుకుంటారు. ఈ సమయంలో రూ.56,100 మూలవేతనం చెల్లిస్తారు. డీఏ, హెచ్ఆర్ఏ, ఇతర అలవెన్సులు అన్నీ కలిపి తొలి నెల నుంచే రూ.లక్షకు పైగా జీతం అందుకోవచ్చు. తక్కువ వ్యవధిలోనే డిప్యూటీ కమాండెంట్, కమాండెంట్ హోదాలు పొందవచ్చు. భారత సముద్ర తీరాన్ని కాపాడటం వీరి ప్రాథమిక విధి. అక్రమ చొరబాట్లను అడ్డుకోవాలి. ప్రమాదంలో చిక్కుకున్న మత్స్యకారులనూ రక్షించాలి. కింది స్థాయి ఉద్యోగులకు దిశానిర్దేశం చేయాలి.

అర్హతలు..

పోస్టు: అసిస్టెంట్ కమాండెంట్లు (గ్రూప్-ఎ గెజిటెడ్ ఆఫీసర్)

ముఖ్య వివరాలు

ఆన్‌లైన్ దరఖాస్తులు: మార్చి 6 సాయంత్రం 5:30 వరకు స్వీకరిస్తారు.
పరీక్ష ఫీజు: రూ.300. ఎస్సీ, ఎస్టీలు చెల్లించనవసరం లేదు.
పరీక్షలు: స్టేజ్-1 ఏప్రిల్, స్టేజ్-2 మే, స్టేజ్-3 జూన్-ఆగస్టు, స్టేజ్-4 జూన్-నవంబరు, స్టేజ్-5 డిసెంబరులో నిర్వహిస్తారు.
వెబ్‌సైట్: https://joinindiancoastguard.cdac.in/cgcat/

1) జనరల్ డ్యూటీ **ఖాళీలు:** 50

అర్హత: కనీసం 60 శాతం అగ్రిగేట్ మార్కులతో బ్యాచిలర్స్ డిగ్రీ ఉత్తీర్ణత. ఇంటర్మీడియట్‌లో మ్యాథమెటిక్స్, ఫిజిక్స్ సబ్జెక్టుల్లో 55 శాతం మార్కులు అవసరం.

2) టెక్నికల్ (మెకానికల్, ఎలక్ట్రికల్, ఎలక్ట్రానిక్స్) ఖాళీలు: 20
అర్హత: కనీసం 60శాతం అగ్రిగేట్ మార్కులతో నిర్దేశిత బ్రాంచీల్లో బీఈ/ బీటెక్ ఉత్తీర్ణత. అలాగే ఇంటర్ ఎంపీసీ లేదా డిప్లొమాలోనూ 55 శాతం మార్కులు ఉండాలి.
వయసు: పై రెండు పోస్టులకూ జులై 1, 2024 నాటికి 21 నుంచి 25 ఏళ్లలోపు ఉండాలి. అంటే 01.07.1999 - 30.06.2003 మధ్య జన్మించిన వారు అర్హులు. ఎస్సీ, ఎస్టీలకు ఐదేళ్లు, ఓబీసీలకు మూడేళ్లు గరిష్ఠ వయసులో సడలింపులు వర్తిస్తాయి. 157 సెం.మీ. ఎత్తు, అందుకు తగ్గ బరువు ఉండాలి. ప్రస్తుతం చివరి ఏడాది కోర్సులు చదువుతోన్న విద్యార్థులూ దరఖాస్తు చేసుకోవచ్చు.

నోటీస్ బోర్డు

ప్రభుత్వ ఉద్యోగాలు

బెల్ పంచకులలో టెక్నీషియన్ పోస్టులు

హరియాణా రాష్ట్రం పంచకులలోని భారత్ ఎలక్ట్రానిక్స్ లిమిటెడ్ (బీఈఎల్)- శాశ్వత ప్రాతిపదికన 14 టెక్నీషియన్ (సి) పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
ట్రేడులు: ఎలక్ట్రానిక్ మెకానిక్, ఎలక్ట్రికల్, ఫిట్టర్, డ్రాఫ్ట్స్‌మ్యాన్.
అర్హత: ఎస్ఎస్ఎల్‌సీ, సంబంధిత ట్రేడులో ఐటీఐ.
వేతనం: నెలకు రూ.21,500 నుంచి రూ.82,000.
వయసు: 28 ఏళ్ల మించకూడదు.
ఎంపిక: రాత పరీక్ష, ధ్రువపత్రాల పరిశీలన ఆధారంగా. **దరఖాస్తు రుసుము:** జనరల్/ ఓబీసీ/ ఈడబ్ల్యూఎస్ కేటగిరీకి రూ.250. ఎస్సీ/ ఎస్టీ/ దివ్యాంగులు/ ఎక్స్ సర్వీస్‌మెన్ అభ్యర్థులకు మినహాయింపు ఉంది.
ఆన్‌లైన్ దరఖాస్తుకు చివరి తేదీ: 13-03-2024.
వెబ్‌సైట్ : https://bel india.in

వాక్-ఇన్

ఐఐఎంఆర్, రాజేంద్రనగర్‌లో..

హైదరాబాద్ రాజేంద్రనగర్‌లోని ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మిల్లెట్స్ రిసెర్చ్- తాత్కాలిక ప్రాతిపదికన 31 ప్రాజెక్టు పోస్టుల భర్తీకి ఇంటర్వ్యూలు నిర్వహిస్తోంది.
1. సీనియర్ రిసెర్చ్ ఫెలో (ఎస్ఆర్ఎఫ్)
2. యంగ్ ప్రొఫెషనల్-II
3. యంగ్ ప్రొఫెషనల్-I

విభాగాలు: ఎక్స్‌టెన్షన్, బయో-కెమిస్ట్రీ, పాథాలజీ, ఫిజియాలజీ, ఎంటమాలజీ, ఎకనామిక్స్ లేదా అగ్రి-బిజినెస్, సోషల్ అండ్ డిజిటల్ మీడియా, ప్రాజెక్ట్ మేనేజ్‌మెంట్, జెనోమిక్స్ అండ్ ఫంక్షనల్ జెనోమిక్స్, మాలిక్యులర్ బ్రీడింగ్, బయోఇన్ఫర్మేటిక్స్, జెనోమిక్స్, ఫంక్షనల్ జెనోమిక్స్ అండ్ మాలిక్యులర్ బ్రీడింగ్, జీన్ ఎడిటింగ్, సీడ్ టెక్నాలజీ, ప్రాజెక్ట్ మేనేజ్‌మెంట్.
అర్హతలు: సంబంధిత విభాగంలో డిగ్రీ, పీజీ, పీహెచ్‌డీ/ నెట్‌తో పాటు పని అనుభవం.
వయసు: ఎస్ఆర్ఎఫ్ పోస్టుకు పురుషులకు 35 ఏళ్లు, మహిళలకు 40 మించకూడదు. యంగ్ పోస్టుకు 45 ఏళ్లు మించకూడదు.
దరఖాస్తులు పంపాల్సిన ఈ-మెయిల్: globalcoemillets@millets.res.in
దరఖాస్తుకు చివరి తేదీ: 05-03-2024.
ఇంటర్వ్యూ విధానం: ఫిజికల్/ వర్చువల్.
ఇంటర్వ్యూ తేదీలు: మార్చి 11, 12, 15.
ప్రదేశం: ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ మిల్లెట్స్ రిసెర్చ్, హైదరాబాద్.
వెబ్‌సైట్: https://www.millets.res.in/

హైదరాబాద్‌లో రిజల్‌లో

I. వీడియో ఎడిటింగ్/ మేకింగ్
స్టైపెండ్: నెలకు రూ.15,000
దరఖాస్తు గడువు: మార్చి 4
అర్హతలు: అడోబ్ క్రియేటివ్ సూట్, వీడియో మేకింగ్, ఇంగ్లిష్ మాట్లాడటం, రాయడంలో నైపుణ్యం
internshala.com/i/79a580

2. కస్టమర్ సర్వీస్
స్టైపెండ్: నెలకు రూ.15,000
దరఖాస్తు గడువు: ఫిబ్రవరి 29
అర్హతలు: ఎఫెక్టివ్ కమ్యూనికేషన్, ఈమెయిల్ మార్కెటింగ్, ఇంగ్లిష్ మాట్లాడటం, ఎంఎస్-ఎక్సెల్ నైపుణ్యాలు
internshala.com/i/037888

3. క్రియేటివ్ డిజైన్
స్టైపెండ్: నెలకు రూ.10,000
దరఖాస్తు గడువు: ఫిబ్రవరి 28
అర్హతలు: క్రియేటివ్ రైటింగ్, డిజైన్ థింకింగ్, కమ్యూనికేషన్, ఇంగ్లిష్ మాట్లాడటం, రాయడం, వీడియో మేకింగ్ నైపుణ్యాలు
internshala.com/i/afa1ef

తాజా ఇంటర్న్‌షిప్‌లు

క్యాడ్ డిజైన్
ప్రదేశం: భువనేశ్వర్, చెన్నై, కోయంబత్తూర్, హైదరాబాద్, విజయవాడ
సంస్థ: స్టెయిర్‌జాయ్ ఇన్నోవేషన్స్
స్టైపెండ్: నెలకు రూ.35,000-60,000
దరఖాస్తు గడువు: మార్చి 1
అర్హతలు: ఏఎన్ఎస్‌ఏ, ఏఎన్ఎస్‌వైఎస్, ఆటోక్యాడ్, హైపర్‌మెష్, సాలిడ్‌వర్క్స్ నైపుణ్యాలు
internshala.com/i/6723cf

సినిమాటోగ్రఫీ
సంస్థ: ఎడ్యుకేస్ ఇండియా
స్టైపెండ్: నెలకు రూ.15,000
దరఖాస్తు గడువు: ఫిబ్రవరి 29
అర్హతలు: అడోబ్ ఆఫ్టర్ ఎఫెక్ట్స్, ఫొటోషాప్, ప్రీమియర్ ప్రో, ఫొటోగ్రఫీ, వీడియో ఎడిటింగ్, వీడియో మేకింగ్ నైపుణ్యాలు
internshala.com/i/95253f

ఆపరేషన్స్
సంస్థ: ఉడ్‌బాక్స్
స్టైపెండ్: నెలకు రూ.10,000
దరఖాస్తు గడువు: ఫిబ్రవరి 29
అర్హతలు: ఎఫెక్టివ్ కమ్యూనికేషన్, ఇంగ్లిష్ మాట్లాడటం, రాయడం, అప్లికేషన్ సాఫ్ట్‌వేర్ నైపుణ్యాలు
internshala.com/i/ad1ab1

**సిమ్యులేషన్ ఇంజినీరింగ